www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

జిల్లాలో సరిపడినంత యూరియా నిల్వలు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో సరిపడినంతగా యూరియా నిల్వలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయివేటు డీలర్ల వద్ద 83 దుకాణాలలో 967 టన్నులు నిల్వలు ఉన్నాయని చెప్పారు. రైతు సేవా కేంద్రాలలో 211 చోట్ల 1654 మెట్రిక్ ఉన్నులు యూరియా నిల్వలు ఉన్నాయిని, మొత్తంగా జిల్లాలో 2621 మెట్రిక్ టన్నుల యూరియా అందు బాటలో ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు మార్క ఫెరీ గోడౌన్-నందు 1684 మెట్రిక్ టన్నులు యూరియ నిల్వలు కలవని, అవసరం ఉన్న చోటకు 24 గంటల లో అందుబాటులోకి తేగలమని, రైతులెవ్వరూ యూ రియ దొరకదేమోనని అపోహలకు గురి కావద్దని అవసరానికి ఎక్కువ మొత్తంలో రైతులెవ్వరూ కొనుగోలు చేయరాదని, సమయానుగుణంగా కావాల్సిన నిల్వలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.

పేదల గూళ్లు.. ఇంకెనాళ్లు?

పేదల సొంతింటి కల నెరవేరేనా?
నత్తనడకన ఇళ్ల నిర్మాణాలు
76,733 ఇళ్లకు 40,627 పూర్తి
52 శాతం మాత్రమే...

అసంపూర్తిగా ఉన్న గృహాలు

ప్రజాశక్తి - రాయచోటి

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదల గృహ నిర్మాణాలు జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. దీంతో పేదలసొంతింటి కల కలగానే మిగిలి పోయింది. గత ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతుండటంతో లక్ష్యం నెరవేరడం లేదు. ఇళ్లు ఎప్పుడు పూర్తవుతాయోనని లబ్ధిదా రులకు ఎదురు చేస్తున్నారు.గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీలు-పేదలకు ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. జిల్లా వ్యాప్తంగా 496 లేఅవుట్లు కాలనీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 76,733 గృహాలను మంజూరు చేసి, రూ. 13.24 కోట్ల నిధులు కేటాయించింది. ఆయా లేఅవుట్లలో ఇప్పటి వరకు 40,627 గృహాలు మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మొదలు పెట్టని 9,045 గృహాలు ఉన్నాయి. ఇందులో బిలో బేస్ మెట్ లెవెల్ 2,396, పునాదులు 18,139, గోడలు 5,583, స్లాబులు 9,433, వివిధ దశలలో మిగతా పనులు నత్తనడకన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ప్రభుత్వమే ఒక గృహానికి రూ.1.80 లక్షలు మంజూరు చేసింది. దీంతోపాటు 20 లక్షలు టన్నుల ఇసుక, 90 బస్తాలు సిమెంటు, 480 కిలోల స్టీల్‌ను అతి తక్కువ ధరకే అందజేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని సదు పాయాలను కల్పించినప్పటికీ లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించలేదని పలువురు చర్చించుకుంటున్నారు. రాయచోటిలో ఉన్నటువంటి జగనన్న కాలనీలో సిసి రోడ్లు, డ్రెయినేజీ లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రస్తుతం సిమెంటు, లేబర్, ఇసుక, బేల్దారి కూలీలు అధికమయ్యాయని, ప్రస్తుతం ఇస్తున్నటువంటి రూ. లక్ష 80 వేలుసరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ఒక్కొక గృహానికి రూ .4 లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి దాదాపు ఏడాదిన్నర పూర్తవుతున్నా దానిపైన ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. నాలుగు లక్షలు రూపాయలు గతంలో మంజూరైన గృహాలు కూడా ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గృహ నిర్మాణ పనులు నత్తనకు నడకన సాగుతు న్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. జిల్లాలో మిగిలిన గృహాలు పూర్తి చేయాలంటే ఇంకా ఎన్ని రోజులు సమయం పడుతుందో వేచి చూడాలి.

నియోజకవర్గాల వారిగా గృహ నిర్మాణాలు..

రాజంపేట నియోజకవర్గంలో 7,323 గృహాలు మంజూరు కాగా 8,329 పూర్తయ్యాయి. ఇప్పటివరకు మొదలు పెట్టినవి 3,548, మట్టి తీసినవి 684, పునాదులు 3,211, గోడలు 11,77, స్లాబ్లు 374 ఉన్నాయి. రాయచోటిలో 27,575 గృహాల మంజూరు కాగా 13,921 గృహాలు పూర్తయినాయి. ఇప్పటివరకు మొదలు పెట్టినవి 2,455, మట్టి తీసిన 689, పునాదులు 8,372, గోడలు 17, 30, స్లాబ్లు 408, రైల్వే కోడూర్ నియోజకవర్గంలో 6,559 గృహాలు మంజూరు కాగా 3,302 గృహాలు పూర్తయ్యాయి. ఇప్పటివరకు మొదలుపెట్టినవి 1763, మట్టి తీసినవి 305, పునాదులు 658,గోడలు 495, స్లాబ్లు 36, తంబళ్లపల్లె నియోజకవర్గంలో 13,136 గృహాలు మంజూరు కాగా 7,165 గృహాలు పూర్తయ్యాయి. ఇప్పటివరకు మొదలు పెట్టినవి 2,287, మట్టి తీసినవి 695, పునాదులు 17,74, గోడలు 11,40, స్లాబులు 75, పీలేరు నియోజకవర్గంలో 11,956 గృహాల మంజూరు కాగా 7,159 గృహాలు పూర్తయ్యాయి. ఇప్పటివరకు మొదలుపెట్టనివి 510, మట్టి తీసినవి 176, పునాదులు 3,080, గొడలు 931, స్లాబులు 100, మదనపల్లి నియోజకవర్గంలో 15,171 గృహాల మంజూరు కాగా 8,712 గృహాలు పూర్తయ్యాయి. ఇప్పటివరకు మొదలుపెట్టిన 694 మట్టి తీసినవి 293, పునాదులు 4,251, గోడలు 1156, స్లాబులు 65 వివిధ దశలలో నిలిచి పోయినాయి.

ఖర్చులు ఎక్కువ వస్తున్నాయి

ప్రస్తుతం బేల్దారి, కూలీలు, రాళ్లు, ఇసుక, బాడుగలు ఖర్చులు ఎక్కువ వస్తు న్నాయి. ప్రస్తుతం ఇస్తు న్నటు వంటి రూ. లక్ష 80 వేలు ఇల్లు కట్టుకోవడానికి చాలడం లేదు. కూటమి ప్రభుత్వం రూ. 4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చింది .పాత గృహాలు కూడా ఈ అమౌంట్ ను వర్తింప చేయాలి.

- సుజాత, లబ్ధిదారులు, రాయచోట.

రాత్రివేళల్లో భయమేస్తోంది

గతంలో వీధిలైట్లు బిగించారు. కానీ అవి చాలావరకు వీధి బలుపులు కనిపించడం లేదు. దీంతో రాత్రి వేళలో తిరగాలంటే భయమే స్తోంది. కాలనీ యందు అంగన్వాడీ సెంటర్, డ్రెయినేజీ సిసి రోడ్లను ఏర్పాటు చేయాలి.

- శ్రీరాములు, లబ్ధిదారుడు, రాయచోటి.

లక్ష్యాన్ని పూర్తి చేస్తాం

జిల్లాలో పక్కా గృహాల నిర్మాణ పనుల లక్ష్యాన్ని పూర్తి చేస్తాం. డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మండల ఇంజినీరింగ్ అధికా రులతో సమీక్ష సమావేశాలు కూడా నిర్వహిస్తున్నాం. లబ్ధిదారులకు బిల్లులు కూడా సకాలంలో చేస్తున్నాం. రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా మూడవ స్థానంలో ఉంది. లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

- రమేష్‌రెడ్డి, హౌసింగ్ పీడీ, రాయచోటి.

'పిఎం స్వనిధి'ని సద్వినియోగం చేసుకోండి

- డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి

కరపత్రాలు విడుదల చేస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి/రాయచోటి అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పిఎం స్వనిధి లోక కల్యాణ్ మేళా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని మెప్మా కార్యాలయంలో వీధి విక్రయదారులకు జిల్లా పథక సంచాలకులు మెప్మా అన్నమయ్య వారి అధ్యక్షతన అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వీధి విక్రయదారులు,చిన్న వ్యాపారులు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకం ద్వారా రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు రుణాలు అందిస్తారని తెలిపారు. మొదటి విడత ఉన్న రూ.10 వేల నుంచి రూ.15 వేలు, రెండవ విడత రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు, మూడవ విడత రూ.50వేల వరకు పెంచినట్లు తెలిపినారు. ప్రధానమంత్రి జనశ్రీ బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఒక దేశం ఒక రేషన్ కార్డు , జనని సురక్ష యోజన, పిఎం మాతృ వందన యోజన పథకాల ద్వార కూడా లబ్ది పొంద వచ్చని చెప్పారు. అర్హత గల వారికి వారి అర్హత మేరకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని బ్యాంకులను కోరారు. ప్రతి చిరు వ్యాపారి ఈ పథకం క్రింద నమోదు అయ్యేలా మెప్మా అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. అతి తక్కువ ప్రీమియంతో ప్రభుత్వం అందిస్తున్న జెబివై, సురక్షబీమా యోజన పథకాలలో నమోదు చేసుకో నవలెనని సూచించినారు కార్యక్రమంలో మెప్మా పీడీ లక్ష్మీ, ఎల్‌డిఎం ఆంజనేయులు, మెప్మా అధికారులు, సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పిఎం స్వనిధి 2.0 'లోక కల్యాణ్ మేళా' పథకం గురువారం మెప్మా కార్యాలయంలో వీధి విక్రయ దారులకు మునిసిపల్ కమీషనర్ ప్రమీల అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వీధి విక్రయదారులు, చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి పీఎం స్వనిధి లబ్దిదారులకు రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు ఋణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి విడత రూ.10 వేల నుండి రూ.15 వేలు, రెండవ విడత రూ.20 వేల నుండి రూ.25 వేల వరకు, మూడవ విడత రూ.50 వేల వరకు పెంచినట్లు తెలిపారు. అర్హులైన వీధి విక్రయదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇంతవరకు రుణాలు పొందని అర్హత గల నూతన లబ్దిదారులు రుణాలకు దరఖాస్తులు చెసుకొవచ్చునని, ఇందుకోసం మెప్మా కార్యాలయంలో సంప్రదించవలసిందిగా తెలిపారు. కార్యక్రమంలో సిఐ మస్తాన్, లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్ హుస్సేన్, అన్నమయ్య మెప్మా టిఇ నాగరాజు, ఇండియన్ బ్యాంకు మేనేజర్ సిద్దార్థ నాయక్, ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ గురుప్రసాద్, మేనేజర్, వివిధ బ్యాంకు మేనేజర్లు, మధుసూదన్ రెడ్డి, మెప్మా సీఎంఎం, సిఒలు, సిబ్బంది, వీధి విక్రయదారులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

లక్ష్మీభాయికి చెక్కును అందిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు బి.ఈశ్వర్‌నాయక్ నెలరోజుల క్రితం విధులకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటనతో అతని కుటుంబం దుఃఖసంద్రంలో మునిగిపోయింది.కుటుంబానికి అండగా నిలిచేందుకు జిల్లా హోంగార్డులు ముందుకొచ్చారు. తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చారు. మొత్తం రూ.2,32,172లు సమకూర్చి, ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎస్‌పి ద్వారా హోంగార్డు భార్య వి.లక్ష్మీబాయి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ విధి నిర్వహణలో సహచరులను కోల్పోవడం మా పోలీస్ కుటుంబానికి చాలా బాధాకరమన్నారు. హోంగార్డు ఈశ్వర్‌నాయక్ మృతి సందర్భంగా సహచరులు కుటుంబానికి అండగా నిలవడం ఒక గొప్ప సంప్రదా యమన్నారు. హోంగార్డులు తమ ఒక రోజు అలవెన్స్‌ను విరాళంగా ఇవ్వడం మానవతా విలువలకు నిదర్శనమన్నారు. పోలీసులు కేవలం చట్టాన్ని కాపాడేవారు మాత్రమే కాదని, ఒకరికి ఒకరు అండగా నిలిచే కుటుంబమని తెలిపారు. పోలీసు విభాగం ఎల్లప్పుడూ బాధిత కుటుంబంతో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ యం.పెద్దయ్య, ఆర్‌ఎస్ఐ శ్రీనివాసులు, ఎఆర్‌ఎస్ఐ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ జయకుమార్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025

కార్యక్రమంలో మాట్లాడుతున్న డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లెలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025కు సంబంధించి ఇంటర్నల్ హ్యాకథాన్‌ను ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం నుంచి నాల్గవ సంవత్సరం వరకు సుమారు 200 మంది పాల్గొని వివిధ రియల్ టైమ్ సమస్యలకు వినూత్న ప్రాజెక్ట్ ఆలోచనలు, సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని కరస్పాండెంట్, సెక్రటరీ రామమోహన్ రెడ్డి, అధ్యక్షులు. నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు పెయ్యల, ఎఐ, డిఎస్ విభాగం హెడ్ డాక్టర్ ఆర్.మహమ్మద్‌షఫీ ప్రారంభించారు. విద్యార్థులు, అధ్యాపకులు చేసిన కృషిని ప్రశంసిస్తూ ప్రముఖులు సృజనాత్మకత, ఆవిష్కరణ, జట్టుకృషి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి మాట్లాడుతూ హ్యాకథాన్‌లు విద్యార్థులకు భిన్నంగా ఆలోచించే అవకాశం కల్పిస్తాయని, వాస్తవ సమస్యలకు వినూత్న పరిష్కారాలను కనుగొనే వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఆవిష్కరణ ప్రయోగశాలలకే పరిమితం కాదని, ప్రయోగాలు చేయాలనే తపన, నేర్చుకోవాలనే ఆసక్తి నుంచే ఆవిష్కరణలు పుడతాయని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో ప్రతిభను ప్రదర్శించి సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను అందించాలన్నారు. మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ, సిఎస్ఇ డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. కుసుమ జ్యూరీగా వ్యవహరించి, బృందాలకు నిర్మాణాత్మక సూచనలు అందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించి, వాస్తవ సమస్యలకు పరిష్కారాలను కనుగొనే దిశగా మరింత కృషి చేయాలని ప్రోత్సహించారు. సంస్థలో జరిగిన ఈ హ్యాకథాన్ సృజనాత్మకత, ఆవిష్కరణల ప్రదర్శనగా నిలిచి, పరిశోధన, ఆవిష్కరణ, సామాజిక బాధ్యతల పట్ల విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిందని నిర్వాహకులు తెలిపారు.

టిబి రోగుల దత్తత..స్ఫూర్తిదాయకం

టిబి రోగులను దత్తత తీసుకున్న అధ్యాపకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

టిబి రోగులను దత్తతకు బి.టి.కళాశాల అధ్యాపకుల ఆసక్తి చూపడం స్ఫూర్తి దాయకమని హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్‌రఫీ అన్నారు. గురువారం స్థానిక బిటి కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) దినోత్సవంలో భాగంగా టి.బి. వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్, ఇన్‌ఛార్జి డాక్టర్ మలిగి రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మదనపల్లి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలోని వైద్య బృందం కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు టిబివ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టిబి వ్యాధి ఊపిరితిత్తులకే కాకుండా ఇతర శరీర భాగాలకు సోకి అనేకమైన అనారోగ్యాలకు దారి తీస్తుందన్నారు. అందువల్ల టి.బి.సోకకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ప్రతి మనిషిలోనూ టిబి వ్యాధికారక క్రిములు కొద్ది మోతాదులో ఉంటా యని, కానీ మనలో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉండడం వలన అది బయటపడి దాని ప్రభావం చూపలేదని పేర్కొన్నారు. అందువల్ల మనం మంచి పోషకాహారం తీసుకుంటే టిబి వ్యాధి కారక క్రిములు మనల్ని ఏమీ చేయలేవని, అన్నారు. ప్రభుత్వం టిబి రోగులకు ప్రధాన మంత్రి పోషణ యోజన పథకం కింద ప్రతి నెలా రూ.1,000లు చెల్లిస్తోందని వెల్లడించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటి డాక్టర్ శైలజ మాట్లాడుతూ తాను ఒక టిబి రోగిని దత్తత తీసుకుని వారికి ఆరు నెలలపాటు ప్రతి నెలా రూ.500లు అందిస్తానని ప్రకటించారు. సభాధ్యక్షులు, అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి మాట్లాడుతూ తాను 5 మంది టిబి. రోగు లను దత్తత తీసుకొని డబ్బు అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు, డాక్టర్ జి.చిన్నారెడ్డి, అధ్యాపకులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌సిసికి 71 మంది విద్యార్థులు ఎంపిక

ఎన్‌సిసి ఎంపికలు నిర్వహిస్తున్న కల్నల్ అంజు వాద్వా

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య యూని వర్శిటీలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గురువారం విశిష్టమైన ఎన్సీసీ సెలెక్షన్ క్యాంప్ నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి 5(ఎ) గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సిసి, తిరుపతి నుంచి అధికారులు విచ్చేసి ఎంపిక ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అంజువాధ్వా, నైబ్ సుబేదార్, యు.వెంకటేష్, గర్ల్ కేడెట్ ఇన్‌స్ట్రక్టర్ బి.అర్చన ప్రత్యక్ష పర్యవేక్షణ వహించారు. క్యాంప్‌లో మొత్తం 218మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా వారిలో 71 మంది ప్రతిభావంతులు ఎంపిక చేయబడ్డారని, విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, నాయకత్వ నైపుణ్యాలను అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అంజు వాధ్వా మాట్లాడుతూ ఎన్‌సిసి ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు లభిస్తా యన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, రక్షణ రంగంలో సేవా అవకా శాలు, ఆరోగ్య పరి రక్షణలో ప్రయోజనాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటా యన్నారు. ఎన్‌సిసిని ఒక గొప్ప వేదికగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ ఎంపికలో అన్నమాచార్య యూనివర్శిటీ విసి డాక్టర్ సాయిబాబారెడ్డి, వైస్ చైర్మన్ సి.యల్లారెడ్డి, ఐఐటిఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ హాజరై విద్యార్థులను ప్రోత్సాహించారు. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా అన్నమాచార్య యూనివర్శిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగముని, ఎన్‌సిసి సిటిఒ ఎన్.దీప్తి వ్యవహారించారు. కార్యక్రమంలో డీన్లు, హెడ్‌ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులను తొలగించాలి : ఎమ్మెల్యే

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

గత ప్రభుత్వంలో అసత్య ఆరోపణలతో టిడిపి కార్యకర్తలు, నాయకులపై నమోదు చేసిన కేసులు తొలగించాలని పీలేరు ఎమ్మెల్యే అల్లరి కిషోర్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన సభలో మాట్లాడుతూ 1962 నుండి రాజకీయాల్లో ఉన్న ఓ ప్రసిద్ధ కుటుంబం నల్లారి కుటుంబం అని, ఎలాంటి కేసులు లేని మాపై జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అంటూ అక్రమ కేసులు నమోదు చేశారని, యాక్టివ్‌గా పార్టీని నమ్ముకుని జెండా మోసిన నాయకులు, వందల మంది కార్యకర్తలపై కూడా అసత్య ఆరోపణలతో అక్రమ కేసులు నమోదు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో గెలవడానికి నాయకులు కార్యకర్తల్ని అడ్డు తొలగించుకోవాలన్న ఉద్దేశంతో ప్రచారంలో పాల్గొనక పోయినా, ఇండ్ల దగ్గర ఉండే వారి పైన కూడా కావాలనే కక్షతో కేసులు నమోదు చేశారని అసెంబ్లీలో ఆయన తెలిపారు. న్యాయవాదుల ద్వారా న్యాయస్థానంలో ముందస్తు బెయిల్ కు దరఖాస్తు చేసుకోవడంతో సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ రద్దు కోసం ప్రయత్నాలు చేశారని, అయినా న్యాయమే గెలిచిందని ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లా, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కాకుండా రాయలసీమ ప్రాంతంలోని పలు నియోజకవర్గాల్లో అనవసరమైన కేసులు నమోదు చేసి కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆయన గుర్తు చేశారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి నాయకులు, కార్యకర్తల కష్టాన్ని గుర్తించి వారిపై ఉన్న తప్పుడు కేసులను తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన హోంశాఖ మంత్రి అనిత కార్యకర్తలపై చార్జి సీటు వేసినంత మాత్రాన అయ్యేది ఏమీ లేదని, సాక్షాధారాలు లేని కేసులు న్యాయస్థానంలో నిలబడవని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కార్యకర్తలపై కేసులు తొలగించి విముక్తి కలిగిస్తామని తెలిపారు.

త్వరితగతిన పనులను పూర్తి చేయండి

అధికారులతో సమీక్షిస్తున్న లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణం లోని రాణా నుంచి మాసాపేట వరకు ఎన్నో సంవరాలు గా అసంపూర్తిగా ఉన్న రోడ్లు, డ్రెయినేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రాణా నుంచి మాసాపేట వరకు ఎన్నో సంవత్సరాలుగా అసంపూర్తి గా ఉన్న రోడ్లు, డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాసులు,ఎన్‌హెచ్ ఇఇ శ్రీనివాసరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కడప ఇన్‌ఛార్జి మేయర్‌గా ముంతాజ్ బేగం

ప్రజాశక్తి - కడప అర్బన్

మేయర్ పదవి నుంచి సురేష్ బాబును ప్రభుత్వం తొలగించిన దృష్ట్యా ఆయన స్థానంలో డిప్యూటీ మేయర్‌గా ఉన్న ముంతాజ్ బేగంకు ఇన్‌ఛార్జి మేయర్ బాధ్యతులను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సర్వసభ్య సమావేశాలు నిర్వహించదలిస్తే ఇన్‌ఛార్జి మేయర్ అధ్యక్షతన కొనసాగే అవకాశం ఉంది. నగర అభివృద్ధికి సంబంధించిన ఎన్నో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి వాటిని ఆమోదించుకోవాలని కూటమి నాయకులు భావిస్తున్నారు.

రేపు వేదాంత ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలోని ఐటిఐ సర్కిల్, అక్కాయపల్లె పార్క్ ఎదురుగా ఉన్న వేదాంత హాస్పిటల్స్‌లో ఈనెల 27న ప్రొస్టేట్ గ్రంధి సమస్యపై పురుషుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కిడ్నీ, మూత్ర పిండాల వ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్. దినేష్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రొస్టేట్ గ్రంధి పురుషుల్లో వీర్యాన్ని ఉత్పత్తి చేసే, మూత్ర ప్రవాహాన్ని నియంత్రించే గ్రంధి అని తెలిపారు. ఇది మూత్రశయం కింద ఉంటుందని పేర్కొన్నారు. ప్రొస్టేట్ గ్రంధి పెద్దదిగా మారి మూత్ర ప్రవాహాన్ని అడ్డుకుంటుందని తెలిపారు. మూత్రం సన్నగా రావడం, ఎక్కువసార్లు రావడం, మంట, రక్తం, తొందరగా రావడం వంటి లక్షణాలుంటాయని తెలిపారు. ఇలాంటి సమస్య ఉన్నవారు యూరాలజీ వైద్యుడిని సంప్రదించాలని పేర్కొన్నారు. 50 సంవత్స రాలు దాటిన వారిలో ఎక్కువగా పై లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఇలాం టి వారి కోసం వేదాంత హాస్పిటల్స్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహి స్తున్నామన్నారు. ఒపిడి, పిఎస్ఎ, మూత్రం త్వరగా రావడం వంటి పరీక్షలు రూ.2వేలు విలువ చేస్తాయని, తాము ఉచితంగా చేస్తున్నామన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రక్త పరీక్షలు, స్కానింగ్‌లో 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 9666015678లో సంప్రదించాలన్నారు.

రజనీకి నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి- కడప అర్బన్

చిన్నచౌక్‌లోని జిఆర్‌టి జివికె స్కూల్ డైరెక్టర్ జి.రజనీకి నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు-2025 అందజేశారు. గురువారం హైదరాబాదులోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో 'శారద ఎడ్యుకేషనల్ సొసైటీ' ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కడప నగరానికి చెందిన జి.రజనీకి నిర్వాహకులు పురస్కారాన్ని అందజేశారు. విద్యారంగానికి ఆమె చేసిన సేవలను గుర్తించి పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. గత వారంలో గుంటూరులో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో 'ఐకానిక్ బెస్ట్ టీచర్ అవార్డ్' సైతం పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిఆర్‌టి జివికె వి

పుట్టగొడుగులు పెంపకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి-కలికిరి

వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు, పశువుల పోషణతో పాటు పుట్టగొ డుగుల పెంపకంతో ఉపాధి పొందవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి సమ న్వయకర్త డాక్టర్ కె.మంజుల తెలిపారు. కలికిరి కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పుట్టగొడుగుల పెంపకం గురించి ఉద్యాన విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.శ్రీనివాసులు మాట్లాడుతూ పోషక విలువలు పుట్టగొడుగుల పెంపకానికి వాడే విత్తనం తయారీ గురించి వివరించారు. డాక్టర్ వై.పీరు సాహెబ్ (సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త) మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకానికి, మార్కెటింగ్‌కి అనువుగా ముత్యపు చిప్ప పుట్టగొడుగులు, పాల పుట్టగొడుగులు మేలని తెలిపారు. పుట్టగొ డుగుల పెంపకానికి కావాల్సిన ముడిపదార్థాలు, గడ్డి , గదిని శుభ్రం చేసే విధానం, వరిగడ్డి బెడ్ల తయారీ, పుట్టగొడుగుల పెంపకానికి ఉండాల్సిన ఉష్ణోగ్రత, తేమశాతం మరియు వాటి నిర్వహణ గురించి తెలిపారు.సోమశేఖర్ బాబు పుట్టగొడుగుల మార్కెటింగ్, విలువ దారితో ఉత్పత్తుల గురించి తెలిపారు. ఆసక్తిగల మహిళలు, యువత ఇంటి దగ్గరే మొదట్లో స్వల్ప పెట్టుబడితో ప్రారంభించాలని తెలిపారు. కార్యక్రమంలో15 మంది గ్రామీణ యువత, రైతులుచ, 25 మంది వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పిఎఐ శిక్షణ

ప్రజాశక్తి-రామాపురం

పంచాయతీరాజ్ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సభా భవనంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, సర్పంచులు, ఎంపిటిసిలు పిఎఐ1.0పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ జాషువా తెలిపారు. మండల స్థాయి అధికారులకు ఎపిపి, జడ్‌పిటిసి పిఎఐ 2.0 నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తప్పక హాజరై శిక్షణ కార్యక్ర మాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పొత్త డేవిడ్‌రెడ్డి మృతి బాధాకరం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పొత్త డేవిడ్‌రెడ్డి మృతి బాధాకరమని జిల్లా వైసిపి మైనార్టీ అధ్యక్షుడు బేపారి మొహమ్మద్‌ఖాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని రావిహాల్ వద్ద ఉన్న డెవి డ్‌రెడ్డి మృతదేహానికి వైసిపి నాయకులు షబ్బీర్‌అహమ్మద్‌తో కలిసి నివాళులు అర్పిం చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు..

సంతకాలు సేకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఓట్ చోర్ గద్దీ చోడ్‌పై సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కలికిరి

ఓట్ చోర్ గద్దీ చోడ్ పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పీలేరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాల్ రెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురు వారం కలికిరిలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నియోజకవర్గంలో గత వారం రోజులుగా ఓట్‌చోర్ గద్ది చోడ్‌పై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి సంత కాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశం లో ఓటు హక్కు సామాన్యుని వజ్రా యుధమని, అటు వంటి ఓటు హక్కును బిజెపి, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై దొంగ ఓట్ల తో ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఓట్ల చోరీపై రాహుల్‌గా ంధీ దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టారని, ఆయనకు మద్దతుగా పీలేరు నియో జక వర్గ వ్యాప్తంగా ఓట్‌చోర్‌గద్ది చోడ్‌పై సంతకాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

శివాలయానికి వెండి వస్తువులు బహూకరణ

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ నారాయణ రాజుపేట గ్రామ సమీపంలో వెలసిన శివాలయానికి తాళ్ళపాక రాజాచారి భార్య దివంగత తాళ్ళపాక శాంతమ్మ జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం కుమారుడు తాళ్లపాక వెంకటేష్ ఆచారి, తాళ్లపాక లక్ష్మీ తనిష్క దంపతులు గురువారం వెండి వస్తువులను అందజేసినట్లు ఆలయ పూజారి తెలిపారు. పూజారి మాట్లాడుతూ వెండి నాగు పడిగ, తలపై మూడు వెండి విభూతి రేఖలు (త్రిపుండ్రం), వెండిశూలం (త్రిశూలం) ఆలయానికి బహూకరించారని చెప్పారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మోహన్, ప్రీతి, పృధ్విరాజ్ ఆచారి, స్వాతి, కళ్యాణ్ పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళా రైతుకు తీవ్ర అస్వస్థత

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పాము కాటుతో మహిళా రైతు తీవ్ర అస్వస్థతకు గురైంది. ఈ సంఘటన గురువారం కురబలకోట మండలంలో జరిగింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. తెట్టు గ్రామానికి చెందిన గోపాల్ భార్య, మహిళా రైతు ప్రభావతి పొలానికి వెళ్లి వ్యవసాయ పనులు చేస్తుండగా చెట్ల పొదల్లో దాగున్న పాము కాటు వేసిందన్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన ప్రభావతిని కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు.

అగ్రహారానికి దారి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని నడిమిచర్ల అగ్రహారానికి దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తహశీల్దార్ మహేశ్వరిబాయిని కోరారు. గురువారం తహశీల్దార్ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుక వచ్చారు. నడిమిచర్ల అగ్రహారానికి దారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దారి సౌకర్యం లేకపో వడంతో విద్యార్థులు, వృద్ధులు, వాహనదారులు ఇబ్బందులు పడుతు న్నార న్నారు. అదే విధంగా మండల కేంద్రమైన కలకడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పా టుకు స్థలం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కలకడ మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు వంగిమల్ల హరినాథ్, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు శ్రీనివాసులు, వర్కింగ్ కమిటీ జీవిరమణ, రెడ్డయ్య,వెంకట్ పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తహశీల్దార్ మహేశ్వరిబాయి, గ్రామస్తులు

పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత : డిపిఒ

పీలేరు : చెత్తను చిమ్ముతున్న డిపిఒ రాధమ్మ

ప్రజాశక్తి-పీలేరు

పరిసరాల శుభ్రత మనందరి బాధ్యతని పంచాయతీ సిబ్బంది రోజు వారీ ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి, ఆ చెత్త నుంచి ఎరువుల తయారీ ద్వారా సంపద సృష్టికి కృషి చేయాలని జిల్లా పంచా యతీల అధి కారిణి రాధమ్మ తెలిపారు. గురువారం పీలేరు గ్రామ పంచాయతీలో జరిగిన ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన చెత్త ఊడ్చే కార్యక్రమంలో డిపిఒ పాల్గొన్నారు. కడప రోడ్డులో జరిగిన ర్యాలీలోనూ ఆమె పాల్గొని పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతలపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ గ్రామపంచాయతీల పరిధిలోని పన్నుల బకాయి లను ఈనెల చివరిలోగా వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మ, పీలేరు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రాజేశ్వరి, డిప్యూటీ ఎంపి డిఒ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** పారిశు ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని ఎంపిడిఒ రమేష్‌బాబు అన్నారు. స్వచ్ఛతా హి సేవా.. ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ కార్యాలయంలో పారిశుధ్య పనులు చేపట్టి, కార్యాలయ ఆవరణాన్ని శుభ్రం చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బందికి వైద్య సిబ్బంది చేత ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి అవస రమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నిత్యం పరిసరాల పరిశుభ్రతకు శ్రమిస్తుం టారని అన్నా రు. నిత్యం పనిలో ఉంటూ వారి ఆరోగ్యాన్ని సైతం లెక్కచే యరని, అట వం టి వారికి భరోసాన్ని కల్పిస్తూ స్వచ్ఛతాహి సేవా కార్యక్ర మంలో భాగంగా ప్రా థమిక వైద్య పరీక్షలను చేయించి, మెరుగైన ఆరోగ్యానికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను తెలియజేయడం జరిగిందన్నారు. ఎంత టి వారైనా తమ ఆరోగ్యా నికి ప్రథమ ప్రాధాన్యతను కల్పించాలని సూచించారు. కార్య క్రమంలో డిప్యూ టీ ఎంపిడిఒ బాలరాజు, కార్యదర్శి, ఎంపిడిఒ కార్యా లయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. **నందలూరు :** ప్రతి ఒక్క రూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ రాధాకృష్ణ నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణలు పేర్కొన్నారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని ప్రధాన రహదారులను అధికారులు నాయకులు కార్మికులతో కలిసి రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో డిప్యూటీ ఎంపిడిఒ సునీల్ కార్యదర్శి సురేష్. సచివా లయం-2 కార్య దర్శి రమణ, కార్మికులు, అధికారులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లి : పారిశుధ్య కార్మికుల వైద్య పరీక్షలు చేయిస్తున్న ఎంపిడిఒ

ఆరోగ్యకర జీవన శైలి అలవర్చుకోవాలి

మాట్లాడుతున్న సూపర్‌వైజర్ కుసుమరాణి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చు కోవా లని అంగన్వాడీ సూపర్‌వైజర్ కుసుమరాణి తెలిపారు. ముష్టూరు పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో 8వ రాష్ట్రీయ పోషణ మాసో త్సవాలను అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పోషక ఆహారంపై అవగా హన కల్పించారు. అనంతరం సూపర్వైజర్ మాట్లాడుతూ రాష్ట్రీయ పోష కాహార మాసోత్సవాలలో భాగంగా 9వ రోజు ఊబకాయంపై అవగా హన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఉప్పు, చక్కెర, నూనె, మైదా కలిసిన పదా ర్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. వీటిని అధిక మోతాదులో తీసుకోవడం వలన ఆరోగ్యం బారిన పడతారని అన్నారు. తద్వారా ఊబకా యం వచ్చి అధిక బరు వుతో ఇబ్బందులు పడుతుంటా రన్నారు. ప్రజలు వీటిని తక్కువ మోతా దులోనే తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు అంగ న్వాడీ ఇచ్చే పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలకు కూడా ప్రతిరో జూ ఆకుకూ రలు, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు, చిక్కి వంటి వాటిని అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు గీత, శ్యామలమ్మ, పార్వ తి, చంద్రకళ, హెల్త్ సూపర్వైజర్, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్‌ఎం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - నందలూరు

ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి కార్తీక్ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్పెషల్ క్యాంప్‌లో భాగంగా గురువారం ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్‌లోని విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మా ట్లాడుతూ దోమల నివారణకు నిల్వ నీరు తొలగించి, కుంటలు పూడ్చి, మురికి కాలువలలో కిరోసిన్ చల్లి పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని సూచిం చారు. రోగాల బారిన పడినప్పుడు వెంటనే ఆసుపత్రి రావాలని కోరారు. ఎన్‌ఎస్‌ఎస్ పిఒ డాక్టరు పెద్దిరెడ్డి నీలవేణి మాట్లాడుతూ పిల్లలు మంచి పౌష్టి కాహారం తీసుకొని రక్త హీనత లేకుండా జాగ్రత్త పడాలని హిత వు పలికారు. జంక్ ఫుడ్‌కి దూరంగా ఉండాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు మురికి వాడ ల్లో ప్రజలకు అవగాహన కల్గించి ఆరోగ్య సూత్రాలు తెలియ జేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రమేష్‌పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్



వాల్మీకిపురం: కాత్యాయనిదేవి అలంకరణలో శ్రీ సత్యమ్మతల్లి

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-నందలూరు

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 4వరోజు గురువారం కృష్ణమూర్తి అలంకారంలో శ్రీ వాసవిమాత భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం పురోహి తులు బండాత్మకూర్ శివకు మార్ శర్మ ఆధ్వర్యంలో పంచా మృతా భిషేకం, చండీ పారా యణం నిర్వహించారు. సాయం త్రం మహిళలు సహస్రనామ కుంకు మార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసిం హస్వామి, మాకం వెంకటకుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** పట్టణంలోని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో (దసరా) శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలోభక్తులకు దర్శనమిచ్చారు. పెద్దఎత్తున అమ్మవారి భక్తులు, పుర ప్రజలు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలు, రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించడంతో కాంతు లీనమతోంది. ముఖ్యంగా భవాని సంఘం వారిచే గాజుల అలంకరణ, చిన్నారులచే నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు కమిటీ అధ్యక్షుడు ఓంప్రకాష్ తెలిపారు. **వాల్మీకిపురం:** మండలంలోని గండబోయనపల్లి కోటలో శ్రీసత్యమ్మతల్లి ఆలయంలో నాల్గొవ రోజు శ్రీ సత్యమ్మతల్లి కాత్యాయనిదేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చన, అబి షేకాలు, విశేష పూజా కార్యక్రమాలు, అలంకరణలు నిర్వహించారు. అనం తరం భక్తులకు దర్శనం కల్పించడంతో భక్తులు అమ్మవారికి పూజలు నిర్వ హించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి, సద్దల చక్రపాణి, ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, చిన్నప్పరెడ్డి, హరి, సర్పంచ్ గుర్రప్ప, పూజారి ఉత్తన్న, భక్తులు, ఇట్లంవారిపల్లి, కొత్తవాండ్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయానికి డిజిటల్ లైట్లు వితరణ

మండలంలోని గండబోయనపల్లికి చెందిన సద్దల చక్రపాణి తన తండ్రి సద్దల రామచంద్ర జ్ఞాపకార్థం శ్రీ సత్యమ్మతల్లి ఆలయాలనికి కలర్ ఫోక్ సెట్లు వితం ఇగా అందించారు.యర్రావాండ్లపల్లి రామాలయం, బీదావాండ్లపల్లి రామాలయం, మేకలవారిపల్లి అమ్మవారి ఆలయానికి డిజిటల్ లైట్లను వితం ఇగా అందించారు. బ్రతికి ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజుల్లో చనిపోయిన వారి జ్ఞాపకార్థం వితరణ కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

బంగారు కుటుంబాల గుర్తింపునకు సర్వే

ప్రజాశక్తి-కలికిరి : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ భానుమూర్తిరావు ఆధ్వ ర్యంలో గురువారం మండల గ్రామ సచివా లయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహి ంచారు.ఈ సమావేశంలో పి4 బంగారు కుటుం బాల సర్వే విధానాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సంద ర్భంగా ఎంపిడిఒ మాట్లా డుతూ బంగారు కుటుం బాల అవసరాలు, వివరాలను ఖచ్చితంగా సేకరి ంచి, సర్వేను శుక్రవారం నుంచి ప్రారంభించి పది రోజుల్లో పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశిం చారు. ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది ఈ సర్వేలో చురు కైన పాత్ర పోషించి అర్హత గల కుటుం బాలను గుర్తించాలన్నారు. సమావేశంలో పంచా యతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలకు వేలంపాట

ప్రజాశక్తి-రాయచోటి : రవాణాశాఖ తనిఖీలలో పట్టుబడి స్వాధీన పరచుకున్న వాహనాలను వేలం వేయునున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలవారు అక్టోబర్ 4వ తేదీన రాజంపేట ఆర్‌టిసి డిపోలో ఉదయం 10 గంటల నుంచి 11 గంటలలోపు రూ.5వేలు నగదు రూపంలో చెల్లించి తగిన ద్రువీకరణ పత్రము పొందాల న్నారు. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ చూపి టోకన్ తీసుకోవాలన్నారు. వేలం వేయు వాహన ములు వివరములు జిల్లా కార్యాలయము నోటీసు బోర్డులో ఉందని తెలిపారు.

ఊబకాయంపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఊబకాయంపై ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని సిడిపిఒ భారతి అన్నారు. గురువారం పట్టణంలోని కొత్తఇందిరమ్మ కాలనీ లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఊబకాయంపై బాలింతలు, గర్భిణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊబకాయం అంటే శరీరంలో అవసరానికి మించి కొవ్వు పెరిగి పోవడం వలన కలిగే ఆరోగ్య సమస్య అన్నారు. బిఎంఐ 25 కంటే ఎక్కువ ఉంటే అధిక బరువు, 30పైన ఉంటే ఊబకాయం అని అంటారన్నారు. దీని వలన గుండెజబ్బులు, మధుమేహం, కీళ్లనొ ప్పులు, కొన్ని రకాల కేన్సర్లు వంటివి సంభవించే ప్రమాదం ఉందన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదాల భారిన పడాల్సి వస్తోందని, ఆరోగ్యంపై శ్రద్ధ వహిం చాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శారద, గర్భిణులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ భారతి

మదనపల్లికి జిల్లా హోదా కల్పించాలి

-పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ప్రజాశక్తి-పీలేరు

పీలేరుకు రెవెన్యూ డివిజన్, మదన పల్లికి జిల్లా హెూదా కల్పిస్తూ ప్రకటన చేయాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పీలేరు పట్టణ శివారులోని మూన్ లైట్ హెూటల్ లో ఎం.ఎస్.పి సీనియర్ నాయకులు ఎన్. సుధాకర్ బాబు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి నేత కోటపల్లి బాబురెడ్డి, పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి, బిజెపి నేతలు సుదర్శన్ రెడ్డి, రామాంజులు, జనసేన నేత కలప రవి, వైయస్సార్సిపి నాయకులు సుంకర చక్రధర్, కాంగ్రెస్ నాయకులు అమృత తేజ, శ్రీకాంత్, సిపిఐ నేత టి.ఎల్.వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ పీలేరు ప్రజలు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం వెళ్లాల్సి వస్తోందన్నారు. పీలేరు, వాల్మీకిపురం, కేవీ పల్లి, గుర్రంకొండ తదితర మండలాలను కలుపుకుని పీలేరు లో ప్రత్యేక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం కృషి చేస్తామని ఉమ్మడి అధికార పార్టీ నాయకులు చెప్పారు. ఈ సమావేశంలో పీలేరు, గుర్రంకొండ, కలికిరి, వాల్మీకిపురం, కేవీపల్లి, ఎర్రవారిపాలెం ప్రాంతాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నిందితుల వివరాలు వెల్లడిస్తుతున్న ఎస్‌పి ధీరజ్ కనుబిల్లి

చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

- వివరాలు వెల్లడించిన ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

వరస దొంగతనాలకు పాల్పడే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి హెచ్చరించారు. బుధవారం పోలీసు ప్రధాన కార్యాలంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలలోని రాయచోటి, చిన్నమండెం ప్రాంతాలలో జరిగిన రెండు వేరువేరు చోరీ కేసులలో చిన్నమండెం మండలం పడమటి కోన గ్రామానికి చెందిన రేపన బాలాజీ, సాయి కుమార్ అనే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1.92లక్షలు నగదు, 18 గ్రాముల బంగారు గొలుసు, స్కూటీ, మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొంత డబ్బును ఆన్‌లైన్ బెట్టింగ్‌కు ఉపయోగిం చినట్లు విచారణలో తెలిందన్నారు. ప్రజలు అప్రమతంగా ఉండాలని దొంగతనాలు పాల్పడుతు న్నావారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు అల వాట్లకు బానిసలు కాకుండా చదువును దృష్టిలో ఉంచుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ వరప్రసాద్, చిన్నమండెం ఎస్ఐ సుధాకర్, పోలీసు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకుని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మహబూబ్ జాన్(ఫైల్ ఫొటో)

పెట్రోలు పోసుకుని మహిళ ఆత్మ హత్య చేసుకున్న సంఘటన రాయచోటి పట్టణంలో జరిగింది. పట్టణంలోని పూజారి బండవీధికి చెందిన షేక్ మహబూబ్ జాన్(46) అనే మహిళ బుధవారం తన నివాసంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్య చేసుకునే సమయంలో భర్త షేక్ హుస్సేన్ నివాసంలోనే ఉండడంతో మహబూబ్ జాన్ ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జులై 29న ఆత్మహత్య చేసుకున్న మహిళ ఇద్దరు కుమార్తెలు ఫాతిమా (24), ఆఫ్రిన్ (19)లు కూడా పెళ్లి ఈడుకు వచ్చిన తమకు తల్లిదండ్రులు వివాహం చేయలేదన్న కారణంతో కిరోసన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది. అది మరువక ముందే తల్లి మహబూబ్ జాన్ ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మహబూబ్‌జాన్ ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేప ట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో కాలనీ విషాదం అలుముకుంది.

పోలీసుల అదుపులో బైకుల దొంగ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వామ్మో వీడు మామూలోడు కాదు. ఈ దొంగ ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 40కి పైగా బైక్ లు చోరీ చేసి పోలీసులకు చిక్కాడు. చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, చంద్రమాకులపల్లికి చెందిన ఓ దొంగ మదనపల్లెతో పాటు వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను వరుసగా చోరీ చేశాడు. చోరీ చేసిన బైకులను పొరుగు రాష్ట్రాలకు తీసుకెళ్లి అమ్మేశాడు. అక్కడ చోరీ చేసిన బైక్ లను ఇక్కడకి తీసు కొచ్చి అమ్ముతూ గత రెండేళ్లుగా పోలీసులకు చిక్కకుండా చుక్కలు చూపుతు న్నాడు. మదనపల్లె డిఎస్‌పి మహేంద్ర ఆదేశాలతో బైక్‌ల దొంగను స్థానిక పోలీసులు అదు పులోకి తీసుకున్నట్లు సమాచారం. పట్టుబడ్డ దొంగ వద్ద సుమారు రూ.15 లక్షలకు పైగా విలువచేసే 40కి పైగా ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు సమాచారం. త్వరలోనే నిందితుడిని పోలీసులు అరెస్టు చూపే అవకాశాలు ఉన్నాయి.

మహిళ అదృశ్యం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

నసీమా(ఫైల్ ఫొటో)

మండలానికి చెందిన ఓ వివాహిత ఆచూకీ కోసం ఎదురు చూస్తున్నట్లు తన కుటుంబ సభ్యులు తెలిపారు. అదృశ్యమైన మహిళ కుటుంబ సభ్యులు గురువారం తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని నిమ్మనపల్లి పంచాయతీ తురక పల్లికు చెందిన పి.సుభహాన్‌ఖాన్ తన భార్య పి.నసీమా(21)తో కలసి తురకపల్లెలోనే కాపురం ఉంటు న్నారు. వీరికి ఐదేళ్ల క్రితం వివాహామైంది. వీరికి కుమార్తె సహారా(4), కుమారుడు సాహిల్(3) ఉన్నారు. వీరి కాపురం అన్యో న్యంగానే సాగుతుండేదని తెలిపారు. ఆగస్టు 28న రాత్రి భోజనం చేసిన తరు వాత సుమారు 9గంటల సమయంలో నసీమా ఇంటిలో నుంచి బయటకు వచ్చిందని తర్వాత ఎంతసేపటికి ఇంట్లోకి రాలేదన్నారు. కుటుంబ సభ్యులు మొత్తం ఆమె ఆచూకీ కోసం తురకపల్లెలోనూ, గ్రామం చుట్టూ పరిసర ప్రాంతా లలోనూ, బంధువుల వద్ద విచారించిన ఎక్కడ కనిపించలేదన్నారు. మరస టి రోజు ఆగస్టు 29వ తేదీ నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్‌లో నసీమ అదృశ్యంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు వివా హిత మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేశారన్నారు.అప్పటినుంచి కుటుంబ సభ్యులతో పాటు పోలీసుల సైతం ఆమె ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. మహిళ అదృశ్యమై సుమారు నెలరోజులు కావస్తున్న ఆమె ఆచూకీ ఎక్కడ కనబడలేదని కుటుంబ సభ్యులు వాపోయారు. ఎవరికైనా పి.నసీమా ఆచూకీ తెలిసినట్లయితే 9440900706 పై నెంబర్ పై ఎస్ఐకు సమాచారం అందించాలని తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : ప్రియురాలు నుంచి విడదీశారని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. బి.కొత్తకోటకు చెందిన గంగాధర్(33) టాటా ఎస్ డ్రైవర్‌గా పని చేసుకునేవాడు. ఇతనికి భార్య సులోచన, రెండేళ్ల కుమార్తె ఉంది. కాగా మదనపల్లె మండలం, గంగన్నగారిపల్లె కు చెందిన నాగలక్ష్మితో సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో భార్య, బంధు వులు పోలీసులకు ఫిర్యాదు చేసి, గంగా ధర్‌ను నాగలక్ష్మిని వేరు చేశారు. తీవ్ర మనస్తాపానికి గురైన గంగా ధర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : రెండు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణ లో నలుగురు గాయపడ్డారు. ఈ సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. పోలీసు కథనం మేరకు.. మాలేపాడు పంచాయతీ, దొనబైలుకు చెందిన శంకరప్పనాయుడు భార్య మల్లీశ్వరి అదే గ్రామానికి చెందిన డి.వెంకట్రమణ కుమారుడు రామకృష్ణతో పొలంలో సన్నిహితంగా ఉండేదన్నారు. ఈ సమయంలో పొలానికి వెళ్లిన శంకర ప్పనాయుడు, తమ్ముడు వై. వెంకట్రమణ గమనించి రామకృష్ణ పై దాడికి యత్నించారు. సమాచారం తెలుసుకున్న రామకృష్ణ తండ్రి డి.వెంకట్రమణ కత్తితో పొలానికి వెళ్ళి తన కుమారుడిపై దాడికి యత్నించిన శంకరప్పనాయుడు, వెంకట్రమణలపై దాడి చేస్తాడు. వారు ప్రతిఘటించి ప్రతిదాడి చేస్తారు. మల్లీశ్వరి అడ్డుకోవడంతో ఆమెపై దాడి చేశారన్నారు. ఈ సమయంలో రామకృష్ణ పరారు కావడంతో ఈ దాడిలో నలుగురు గాయపడ్డారు. బాధితులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.